Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

మంగళవారం 28-07-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక :40 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

# సీజేపీ స్ఫూర్తితో ‘ఈ20 జనతా పార్టీ’

ఈ20పై కేజ్రీవాల్ సమరం

మోదీ సర్కార్‌కు కొత్త సవాల్

ఇంధన విధానంపై దేశవ్యాప్త ఉద్యమం

ప్యూర్ పెట్రోల్ కావాలంటూ డిమాండ్

వాహనదారుల గళం బలపడుతోంది

ఈ20పై కేంద్రాన్ని నిలదీస్తూ ప్రచారం


2 లో

**న్యూస్ డెస్క్, 27 జూలై (ఇది కద నిజం):** కాక్రోచ్ జనతా పార్టీ సక్సెస్ తో కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మరిన్ని పోరాటాలకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. తమ డిమాండ్ల సాధన కోసం పోరాటాలకు పురుడు పోస్తున్నాయి. నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేసేలా...

# ప్రతి ఇంటికీ కుటుంబ రిజిస్టర్

పౌర సేవల్లో తెలంగాణ మరో అడుగు

ప్రభుత్వ సేవలకు ఒకే ధ్రువీకరణ


2 లో

# పాతవారికేనా.. కొత్తవారికీనా?



గాంధీభవన్‌లో పదవుల హడావిడి

పాతవారికేనా.. కొత్తవారికీనా?

ఢిల్లీ వరకు చేరిన లాబీయింగ్

రేవంత్ ‘నయా ఫార్ములా’ చర్చ

టికెట్ హామీతో బుజ్జగింపు

డీలిమిటేషన్‌పై పెద్దల లెక్కలు

పదవులపై ఉత్కంఠ కొనసాగుతోంది

అసమ్మతికి ముందస్తు బ్రేక్?

ఉత్కంఠ రేపుతున్న నియామకాలు

**న్యూస్ డెస్క్, 27 జూలై (ఇది కద నిజం):** తెలంగాణలో వివిధ కార్పొరేషన్లు, ఫెడరేషన్ల చైర్మన్ల పదవులపై భర్తీపై ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో 2024 జులైలో మొత్తం 37 మందికి ప్రభుత్వం కార్పొరేషన్ పదవులు ఇచ్చింది. వీరి రెండేళ్ల కాలపరిమితి పూర్తయింది. దీంతో ఖాళీ అయిన ఈ స్థానాలతో పాటు పెండింగ్?లో ఉన్న మరో 50కి పైగా కార్పొరేషన్ చైర్మన్ల భర్తీకి టీపీసీసీ కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో పదవులు తిరిగి దక్కించుకునేందుకు, ఎలాగైనా తమ టర్మ్ ను మరో దఫా రెన్యూవల్ చేయించుకునేందుకు తాజా మాజీ చైర్మన్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం పార్టీ పెద్దలు, తమ గాడ్ ఫాదర్ల వద్దకు క్యూ కడుతుండగా మరికొందరు ఏకంగా ఏఐసీసీ స్థాయిలో లాబీయింగ్ చేయిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.

మిగతాది 2 లో..

# బుల్లెట్ ట్రైన్‌కు హైదరాబాద్ హబ్

పిల్లర్లపైనే బుల్లెట్ ట్రైన్ మార్గం

మూడు రూట్లలో 520 కిలోమీటర్లు

2,500 ఎకరాల భూసేకరణ అవసరం

కేంద్రం భరించనున్న పూర్తి వ్యయం

బహదూర్‌గూడ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా

జపాన్ రుణాలతో ప్రాజెక్టు వేగం


2 లో

**న్యూస్ డెస్క్, 27 జూలై (ఇది కద నిజం):** హైదరాబాద్ నుంచి పుణె, బెంగళూరు, అమరావతిలకు కేంద్రం బుల్లెట్ ట్రైన్లను మంజూరు చేయగా.. ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది. అలైన్‌మెంట్‌కు సంబంధించి ప్రాథమికంగా పలు సూచనలను కేంద్రానికి తెలియజేసింది.

# చైనాలో ‘నౌల్’ తుపాను బీభత్సం


2 లో

నౌల్ ధాటికి చైనా అతలాకుతలం

తుపాను బీభత్సంతో చైనా విలవిల

పెనుగాలులతో భారీ విధ్వంసం

రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభనం

వరదలతో ప్రజల తీవ్ర అవస్థలు

అత్యవసర చర్యల్లో అధికారులు

# తెలంగాణ జాగృతికి కొత్త అధ్యక్షురాలు

మారిపల్లి మాధవి నియామకం ఖరారు

కవిత అధికారిక ఉత్తర్వులు జారీ

ఫౌండర్ చైర్‌పర్సన్‌గా కవిత కొనసాగింపు

బతుకమ్మకు జాగృతి విశేష కృషి

తెలంగాణ సంస్కృతే జాగృతి లక్ష్యం 2 లో

కొత్త నాయకత్వంపై కవిత ఆశాభావం

# కేంద్రానికి సీజేపీ వార్నింగ్

నీటితో తేలనున్న కేంద్ర వైఖరి

కేసులు ఎత్తివేయకపోతే ఉద్యమమే

విద్యార్థుల కోసం మరో పోరాటం

హామీ నిలబెట్టుకోవాలన్న సీజేపీ

దేశవ్యాప్త ఆందోళనకు సన్నాహాలు 2 లో

# బోండాకు అధిష్టానం షోకాజ్

త్రీమెన్ కమిటీ ఏర్పాటు

అంబటితో వేదిక వివాదం

పార్టీలో హాట్ టాపిక్

విచారణకు బోండా పిలుపు

అధిష్టానం కీలక నిర్ణయం


2 లో

**న్యూస్ డెస్క్, 27 జూలై (ఇది కద నిజం):** టీడీపీ నేత బోండా ఉమా వ్యవహారం ఆ పార్టీలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. గుంటూరులో నిర్వహించిన ‘ముద్రగడ సంస్మరణ సభ’లో మాజీ మంత్రి అంబటి రాంబాబుతో కలిసి కూర్చోవడం, సన్నిహితంగా మెలగడం వంటి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో బోండా ఉమా వ్యవహారం, పార్టీ ప్రతిష్టపై ఎఫెక్ట్ పడింది. దీంతో ఈ అంశం పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్లింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. బోండా వ్యవహారంపై విచారణకు త్రీమెన్ కమిటీని నియమించారు.

# పెద్ది కోసం చేతులెత్తిన కేసీఆర్


2 లో

యశోదా ఆస్పత్రికి చేరుకున్న కేసీఆర్

పెద్ది ఆరోగ్యంపై వైద్యులతో చర్చ

48 గంటలు కీలకమన్న వైద్యులు

విదేశీ వైద్యుల సలహాలు కూడా

ఖర్చుకు వెనకాడమన్న కేసీఆర్

కుటుంబానికి ధైర్యం చెప్పిన కేసీఆర్

# రేవంత్ రాజీనామాకు కిషన్ డిమాండ్

సింగరేణి నష్టాలకు కాంగ్రెస్ బాధ్యత

బీఆర్ఎస్‌పైనా కిషన్ విమర్శలు

తాడిచర్ల బ్లాక్ కేటాయింపు ప్రస్తావన

జెన్‌కో వేలంపై ప్రశ్నలు

పేపర్ లీక్‌లపై సీఎం టార్గెట్

రాజీనామాపై కిషన్ ఘాటు వ్యాఖ్యలు


2 లో

**న్యూస్ డెస్క్, 27 జూలై (ఇది కద నిజం):** సింగరేణి నష్టాలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రధాన కారణమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణి వ్యతిరేక విధానాలను కేసీఆర్ అవలంభించారని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో బ్లాక్ వేలంలో పాల్గొనకుండా అడ్డుకున్నారని ఫైర్ అయ్యారు. ప్రధానిగా మోడీ వచ్చాక సింగరేణి విద్యుత్ ఉత్పత్తి సంస్థకు ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌ను కేటాయించారని గుర్తు చేశారు. సింగరేణికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు భారీగా బకాయిలు పెట్టాయని అన్నారు. సింగరేణి నష్టాలకు ఈ రెండు పార్టీలో కారణం అయ్యాయని కిషన్ రెడ్డి కామెంట్ చేశారు సింగరేణి భవిష్యత్తు కోసం తాడిచర్ల కోల్ బ్లాక్-2 కేటాయించామని కిషన్ రెడ్డి అన్నారు. మణుగూరులోని పీకేఓసి బ్లాక్ కూడా సింగరేణికే దక్కాలని భావించామని, అనూహ్యంగా సింగరేణికి పోటీగా జెన్‌కో వేలం పాల్గొన్నదని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని జెన్‌కోను వేలంలో పాల్గొనకుండా చూడాలన్నారు.

# హైడ్రాపై హైకోర్టు ఉక్కుపాదం

రంగనాథ్‌కు కోర్టు గట్టి షాక్

హైడ్రా కమిషనర్ మార్పునకు గ్రీన్ సిగ్నల్

కోర్టు ధిక్కరణలపై ఘాటు వ్యాఖ్యలు

రంగనాథ్ కొనసాగితే ప్రమాదమే

హైడ్రా వ్యవహారంపై కోర్టు ఆగ్రహం

సీఎస్‌కు తక్షణ చర్యల ఆదేశం 2 లో

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
మంగళవారం 28-07-2026

# సీజేపీ స్ఫూర్తితో 'ఈ20 జనతా పార్టీ'

మొదటి పేజీ తరువాయి

పోరాటం చేసిన సీజేపీ స్ఫూర్తితో తాజాగా మరో కేంద్ర మంత్రి టార్గెట్‌గా సోషల్ మీడియాలో ఈ20 జనతా పార్టీ ట్రెండింగ్ గా మారింది. ఈ పార్టీకి పెద్ద సంఖ్యలో ఆదరణ పెరుగుతున్న తరుణంలో ఈ20పై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ సంచలన పిలుపు ఇచ్చారు. ఈ20 పెట్రోల్‌పై పోరాటానికి దేశప్రజలంతా ఏకమవ్వాలని పిలుపునిచ్చారు.

నేషనల్ టౌన్‌హాల్ అగెనెస్ట్:

తాజాగా ఓ వీడియోను రిలీజ్ చేసిన కేజ్రీవాల్.. ఈ20 అంశంపై వచ్చే శనివారం ఢిల్లీలోని కాన్సిట్యూషనల్ క్లబ్ లో 'నేషనల్ టౌన్ హాల్ అగెనెస్ట్ ఈ20' కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. 1 ఆగస్టు (శనివారం) ఉదయం 11:30 గటంలకు జరగబోయే ఈ కార్యక్రమానికి ఢిల్లీ చుట్టుపక్కల ఉన్నవారంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీకి దూరంగా ఉన్నవారు వర్చువల్ గా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఇందుకోసం 8588833212 నంబర్ కు వాట్సాప్ మెసేజ్ చేస్తే కార్యక్రమానికి ముందురోజు లింక్ పంపిస్తామన్నారు. దేశ యువత ఒక్కటై గళం విప్పడంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని, ఇప్పుడు ఈ20 అంశంపైనా దేశవ్యాప్తంగా ఒక్కటై స్వరం వినిపించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

రైట్ టు చూజ్:

ఇథనాల్ బ్లెండెట్ పెట్రోల్ కారణంగా తమ వాహనాలు దెబ్బతింటున్నాయని అనేక మంది వాహనదారులు సోషల్ మీడియాలో వేదికగా తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నా కేంద్రం మాత్రం ఈ20 పెట్రోల్ విషయంలో వెనక్కి తగ్గేది లేదని చెబుతోంది. ఈ20 పెట్రోల్ అత్యంత సురక్షితమైన, స్వచ్ఛమైన, ఆధునిక ఇంధనమని.. దీన్ని మళ్లీ పాత పద్ధతికి మార్చే ప్రతిపాదన ఏదీ లేదని ఇటీవలే పార్లమెంటు వేదికగా స్పష్టం చేసింది. ఓ వైపు తమ వాహనాలు దెబ్బతింటున్నాయని ఆందోళన చెందుతున్నా ప్రభుత్వం మాత్రం తమ ఆవేదన పట్టించుకోవడం లేదని సోషల్ మీడియాలో ఈ20 జనతాపార్టీ పేరుతో కొత్త సెటైరికల్ పార్టీ పుట్టుకువచ్చింది. ప్రభుత్వం పెట్రోల్ పంపుల్లో 100 శాతం స్వచ్ఛమైన పెట్రోల్‌ను అందుబాటులో ఉంచాలని, వాహనదారులకు నచ్చిన ఇంధనాన్ని ఎంచుకునే హక్కును (రైట్ టు చూజ్) కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఈ క్యాంపెయిన్ ఇప్పుడు ఊపందుకుంది.

మేము వ్యతిరేకం కాదు కానీ..:

తాము ఎథనాల్ కలిపిన ఈ20 ఫ్యూయెల్‌కు పూర్తిగా వ్యతిరేకం కాదని అయితే దానికి ప్రత్యామ్నాయంగా 100 శాతం ప్యూర్ పెట్రోల్‌ను కూడా మార్కెట్‌లో అమ్మాలని పార్టీ స్పష్టం చేసింది. పెట్రోల్ బంకుల్లో ఏది ఈ20, ఏది సాధారణ పెట్రోలో స్పష్టంగా తెలిపే లేబుల్స్ ఏర్పాటు చేయాలని ఈ20 ఫ్యూయెల్ వల్ల మైలేజ్, ఇంజిన్ పనితీరు, మెయింటెనెన్స్ ఖర్చులపై పడే ప్రభావం పై ఆధారపడిన రీసెర్చ్ నివేదికలను ప్రభుత్వం బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేస్తోంది. వాహనాల ఇంజిన్లపై దీర్ఘకాలికంగా ఈ20 చూపించే ప్రభావంపై స్వతంత్ర పరిశోధనలు జరిపించాలని కోరుతోంది.

# హైడ్రాపై హైకోర్టు ఉక్కుపాదం



**న్యూస్ డెస్క్, 27 జూలై (ఇది కద నిజం):** సీనియర్ ఐపీఎస్ ఏవీ రంగనాథ్ కు హైకోర్టులో ఊహించని షాక్ తగిలింది. ఆయనను తక్షణమే హైడ్రా కమిషనర్‌గా తప్పించాలంటూ ధర్మాసనం సీఎస్ సంజయ్ జాజుకు సంచలన ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా ఆయన స్థానంలో ఓ ఐజీ స్థాయి అధికారికి బాధ్యతలు కట్టబెట్టాలని సూచించింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్ 1, 2లలో ఉన్న 40 ఎకరాల భూమికి సంబంధించి కోర్టు ధిక్కరణ కేసుపై సోమవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలోనే హైడ్రా కమిషనర్ అఫిడవిట్ దాఖలు చేస్తూ బేషరతుగా క్షమాపణలు తెలియజేశారు. కోర్టులు, దేశ న్యాయ వ్యవస్థపై తమకు ఎంతో నమ్మకం, అత్యున్నత గౌరవం ఉన్నాయని అందులో పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్ 1, 2లలో ఉన్న 40 ఎకరాల భూమిలోకి హైడ్రా సిబ్బంది ప్రవేశించలేదని, అక్కడ ఎలాంటి కూల్చివేతలు లేదా ఇతర చర్యలు చేపట్టలేదని అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. వాస్తవాలను కప్పిపుచ్చి, అబద్ధపు కథనాలు సృష్టించి పిటిషనర్ కోర్టును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. న్యాయస్థానాల పట్ల తమకు ఉన్న గౌరవాన్ని చాటుతూ, ఇప్పటివరకు జరిగిన పరిణామాలకు గాను బేషరతుగా క్షమాపణలు కోరుతున్నట్లుగా పేర్కొన్నారు.

ఇన్ని కోర్టు ధిక్కరణ పిటిషన్లా..!

అయితే, విచారణ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం రంగనాథ్ వ్యవహార శైలిపై హాట్ కామెంట్స్ చేసింది వ్యాఖ్యలు చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై ఇప్పటి వరకు దాదాపు 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయని ధర్మాసనం గుర్తుచేసింది. అదేవిధంగా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్ 1, 2లలో ఉన్న 40 ఎకరాల భూమి విషయంలో సుప్రీంకోర్టు స్టేటస్ కో అమల్లోనే ఉందని, అండర్ టేకింగ్ తర్వాత కూడా మళ్లీ అదే స్థలంలోకి వెళ్లడం ఏంటని ప్రశ్నించింది. 'ఒకే ఒక్క అధికారిపై, ఇన్ని కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఎందుకు వస్తున్నాయి? నిబంధనలను పాటించకుండా, కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పక్కనబెట్టి వ్యవహరించడం వల్లే కదా ఇన్ని పిటిషన్లు దాఖలవుతున్నాయి?' అని ధర్మాసనం రంగనాథ్‌ను, ప్రభుత్వ న్యాయవాదిని సూటిగా ప్రశ్నించింది. ఒక వేళ రంగనాథ్ ఇలానే హైడ్రా కమిషనర్‌గా కొనసాగితే.. రూల్ ఆఫ్ లాకు అర్థం ఉండదని, పూర్తిగా తప్పుదోవ పట్టే ప్రమాదం కూడా ఉందని తెలిపింది. ఇన్ని ఉల్లంఘటనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదేపోస్టులో కొనసాగించడం సరికాదని కోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు హైడ్రా కమిషనర్‌గా ఉన్న రంగనాథ్‌ను తక్షణమే ఆ పోస్ట్ నుంచి తప్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుకు సంచలన ఆదేశాలు జారీ చేసింది.

# పెద్ది కోసం చేతులెత్తిన కేసీఆర్

**న్యూస్ డెస్క్, 27 జూలై (ఇది కద నిజం):** తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న పార్టీ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలుసుకున్నారు. సోమవారం స్వయంగా సికింద్రాబాద్‌లోని యశోదా ఆస్పత్రికి వచ్చి పరామర్శించారు. అనంతరం కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.



అందుతున్న చికిత్స గురించి డాక్టర్లతో వాకబు చేశారు. దాదాపు అరగంట సేపు అక్కడే ఉండి డాక్టర్లతో మాట్లాడారు. కాగా, పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రపంచ స్థాయి అత్యున్నత చికిత్సను అందిస్తున్నామని, అవసరమైన మేరకు విదేశాల నుంచి కూడా డాక్టర్లతో కన్సల్టెన్సీ తీసుకుంటున్నామని డాక్టర్లు తెలిపారు. గుండె ఊపిరితిత్తులు మిగతా అవయవాలు అన్ని పనిచేస్తున్నాయని కాకపోతే కొంత బ్రెయిన్ ఇంకా పునరుత్తేజం చెందాల్సి ఉన్నదని అందుకు మరో 48 గంటలు సమయం పట్టే అవకాశం ఉన్నదని డాక్టర్లు వివరించారు.

ఇటువంటి పరిస్థితుల్లో పూర్తి స్థాయిలో, స్పష్టమైన నిర్దిష్ట సమాచారం ఇవ్వడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపారు. కాగా.. ఖర్చుకు వెనకాడకుండా పెద్ది సుదర్శన్ రెడ్డిని కాపాడుకోవడానికి పార్టీ శాయశక్తులా కృషి చేస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. ఐసీయూలో వైద్య చికిత్స విధానాన్ని పరిశీలించిన అనంతరం, కుటుంబ సభ్యుల వద్దకు చేరుకున్న కేసీఆర్, వారికి భరోసాను, ధైర్యాన్ని అందించారు. డాక్టర్ల కృషితో, దేవుని దయతో, ప్రజల ఆశీర్వాదంతో ఆయన కోలుకుంటాడని కేసీఆర్ విశ్వాసాన్ని ప్రకటించారు. చివరగా "మీరేం చేస్తారో చేయండి.. కానీ మా పెద్ది సుదర్శన్ రెడ్డిని కాపాడండి" అంటూ డాక్టర్లకు కేసీఆర్ చేతులెత్తి నమస్కరించారు.

# ప్రతి ఇంటికీ కుటుంబ రిజిస్టర్

**న్యూస్ డెస్క్, 27 జూలై (ఇది కద నిజం):** రాష్ట్ర ప్రజలకు పౌర సేవలను మరింత వేగవంతంగా, సులభంగా అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరొక కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజల కోసం త్వరలోనే 'కుటుంబ రిజిస్టర్' విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ నూతన విధానం ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన సమగ్ర వివరాలు అధికారిక రికార్డు రూపంలో భద్రంగా అందుబాటులో ఉంటాయి. పౌరులు వివిధ ప్రభుత్వ పథకాలు, ధ్రువీకరణ పత్రాలు పొందడానికి పదే పదే కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, సులభంగా సేవలు పొందేందుకు ఈ రిజిస్టర్ దోహదపడనుంది. అర్హులైన పౌరులకు మీ సేవ కేంద్రాల ద్వారా అధికారికంగా 'కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్' జారీ చేయబడుతుంది. ప్రజలు ఈ సర్టిఫికెట్ కోసం నేరుగా మీ సేవ కేంద్రాలను సందర్శించవచ్చు లేదా 'మీ సేవ ఆన్లైన్ పోర్టల్', మొబైల్ యాప్ ద్వారా కూడా సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకతను పెంచడంతో పాటు ప్రజలకు సమయం.. శ్రమ ఆదా అయ్యేలా ఈ 'కుటుంబ రిజిస్టర్' వ్యవస్థను త్వరలోనే పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకురానున్నట్లు అధికారులు వెల్లడించారు.

# కేంద్రానికి సీజేపీ వార్నింగ్




**న్యూస్ డెస్క్, 27 జూలై (ఇది కద నిజం):** కేంద్ర ప్రభుత్వం నిరసనకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ మండిపడ్డారు. చర్చల్లో భాగంగా నిరసనకారులపై నమోదైన కేసులన్నింటినీ ఎత్తివేస్తామని హామీ ఇచ్చిన కేంద్రం, ప్రస్తుతం ఆ మాటను పక్కనబెట్టిందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం సౌరవ్ దాస్ మీడియాతో మాట్లాడుతూ.. వివిధ రాష్ట్రాల్లో నిరసన తెలిపిన విద్యార్థులపై మళ్లీ కొత్తగా కేసులు నమోదు చేస్తూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అసోం, పశ్చిమ బెంగాల్, బిహార్ రాష్ట్రాల్లో నిరసనకారులను లక్ష్యంగా చేసుకుని కేసులు పెడుతున్నట్లు పలువురు విద్యార్థులు తమ దృష్టికి తీసుకొచ్చారని వెల్లడించారు. బాధితులకు న్యాయం అందించేందుకు ఈ కేసులకు సంబంధించి సీజేపీ లాయర్లు చట్టపరంగా సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు.

గతంలో ఇచ్చిన మాటను గుర్తుచేస్తూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. "నేటిలోగా దేశవ్యాప్తంగా నిరసనకారులపై పెట్టిన అన్ని కేసులనూ బేషరతుగా ఉపసంహరించుకోవాలి. లేకపోతే కేంద్ర వైఖరికి నిరసనగా మరోసారి దేశవ్యాప్త పోరాటం తప్పదు" అని సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు.

# తెలంగాణ జాగృతికి కొత్త అధ్యక్షురాలు



**న్యూస్ డెస్క్, 27 జూలై (ఇది కద నిజం):** తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవి నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ ఫౌండర్ కల్వకుంట్ల కవిత సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవం, ఆత్మగౌరవ పరిరక్షణే ధ్యేయంగా రెండు దశాబ్దాలుగా తెలంగాణ జాగృతి పనిచేస్తోందని కవిత తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం తీవ్రరూపం దాల్చిన సమయంలో, ఈ ప్రాంత సాంస్కృతిక వైభవాన్నీ, చారిత్రక నేపథ్యాన్నీ ప్రపంచానికి పరిచయం చేసేందుకు 2006లో తెలంగాణ జాగృతిని స్థాపించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ పల్లెలకే పరిమితమైన బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేయడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందన్నారు. బతుకమ్మ ఉత్సవాల వేదికగా మహిళలను పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలోకి భాగస్వాములను చేయడంలో ఈ సంస్థ విశేష కృషి చేసిందని వెల్లడించారు.

గత రెండు దశాబ్దాలుగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తించిన కల్వకుంట్ల కవిత, ఇకపై ఫౌండర్ చైర్పర్సన్‌గా కొనసాగనున్నారు. ఈ క్రమంలోనే సంస్థ కొత్త అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవిని నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. నూతన అధ్యక్షురాలి సారథ్యంలో తెలంగాణ జాగృతి తన లక్ష్యాల వైపు మరింత బలంగా పయనిస్తుందని కవిత ఆశాభావం వ్యక్తం చేశారు.

# చైనాలో 'నౌల్' తుపాను బీభత్సం



**న్యూస్ డెస్క్, 27 జూలై (ఇది కద నిజం):** చైనాను తీవ్రమైన 'నౌల్' తుపాను అతలాకుతలం చేస్తోంది. ఇటీవల సంభవించిన 'బావి' తుపాను కంటే ఇది అత్యంత శక్తిమంతమైనదని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ వర్షాలు, వరదల వల్ల తుఫాను ప్రభావిత ప్రాంతంలో 10 మంది మృతి చెందినట్లు చైనా ప్రభుత్వ మీడియా తెలిపింది. ఈ తుపాను తీవ్రత కారణంగా గంటకు ఏకంగా 162 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తుండటంతో పలు ప్రాంతాల్లో వినాశకర పరిస్థితులు నెలకొన్నాయి. తుపాను ధాటికి గ్వాంగ్‌డాంగ్ ప్రాంతంలో సాధారణ జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ముందస్తు జాగ్రత్త చర్యగా అధికారులు హైస్పీడ్ రైలు సేవలను, విమాన సర్వీసులను రద్దు చేయడంతో రవాణా వ్యవస్థ స్తంభించింది. విపరీతమైన ఈదురుగాలులు, ఊహించని వరదల కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతుండగా, ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు చేపడుతున్నారు.

# రేవంత్ రాజీనామాకు కిషన్ డిమాండ్




**న్యూస్ డెస్క్, 27 జూలై (ఇది కద నిజం):** సింగరేణి నష్టాలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రధాన కారణమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణి వ్యతిరేక విధానాలను కేసీఆర్ అవలంభించారని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో బ్లాక్ వేలంలో పాల్గొనకుండా అడ్డుకున్నారని ఫైర్ అయ్యారు. ప్రధానిగా మోడీ వచ్చాక సింగరేణి విద్యుత్ ఉత్పత్తి సంస్థకు ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌ను కేటాయించారని గుర్తు చేశారు. సింగరేణికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు భారీగా బకాయిలు పెట్టాయని అన్నారు. సింగరేణి నష్టాలకు ఈ రెండు పార్టీలో కారణం అయ్యాయని కిషన్ రెడ్డి కామెంట్ చేశారు సింగరేణి భవిష్యత్తు కోసం తాడిచర్ల కోల్ బ్లాక్-2 కేటాయించామని కిషన్ రెడ్డి అన్నారు. మణుగూరులోని పీకేఓసి బ్లాక్ కూడా సింగరేణికే దక్కాలని భావించామని, అనూహ్యంగా సింగరేణికి పోటీగా జెన్‌కో వేలం పాల్గొన్నదని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని జెన్‌కోను వేలంలో పాల్గొనకుండా చూడాలన్నారు.

కేసీఆర్ హయాంలోనూ పేపర్ లీక్‌లు..

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోను పేపర్ లీక్‌లు విచ్చలవిడిగా జరిగాయని కిషన్ రెడ్డి ఆదేశించారు. ఇక ఇటీవల పదో తరగతి పరీక్షా పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తాను రాజీనామా చేయకుండా ఇతరులను అడగడం సరికాదని చురకలంటించారు. దేశ హితం కోసం ఏ వ్యవస్థ వచ్చినా తప్పు లేదని.. దేశానికి నష్టం చేసే వ్యవస్థ వస్తే ప్రమాదకరమని కిషన్ రెడ్డి అన్నారు.

# బుల్లెట్ ట్రైన్‌కు హైదరాబాద్ హబ్

మొదటి పేజీ తరువాయి

మెట్రో రైల్ తరహాలో పిల్లర్లపైనే బుల్లెట్ ట్రైన్లు నడిచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రం మీదుగా వెళ్లే బుల్లెట్ ట్రైన్లపై ఆసక్తి పెరిగింది.

రెండు వరుసల ట్రాక్..

బుల్లెట్ ట్రైన్ల రాకపోకల కోసం పిల్లర్లను నిర్మించి వాటిపై రెండు వరుసల ట్రాక్‌ను నిర్మిస్తారు. ఇవి కేవలం బుల్లెట్ ట్రైన్లు ప్రయాణించేందుకే ఉపయోగపడతాయి. దీని కోసం 17.50 మీటర్ల వెడల్పుతో భూమిని సేకరించి, ఇరువైపులా బఫర్ జోన్‌ను నిర్ధారిస్తారు. ఈ బఫర్ జోన్‌కు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోవడమే కాకుండా.. నిర్మాణాలకు షరతులు విధిస్తారు. పిల్లర్లకు ఎలాంటి డ్యామేజీ కావొద్దనే ఉద్దేశంతో వాటి కింద ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండా ఫెన్సింగ్ వేస్తారు. బుల్లెట్ ట్రైన్ పిల్లర్ల మీద నుంచి వెళుతుండటంతో రైతులకు పెద్దగా నష్టం, ఇబ్బంది కానీ ఉండదని, దీంతో భూ సేకరణ కూడా త్వరగా పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా బుల్లెట్ ట్రైన్లు వెళ్లే రూట్లలో రియల్ ఎస్టేట్ సైతం పుంజుంకుంటుందని భావిస్తున్నారు. మరోవైపు వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తాయని విశ్లేషిస్తున్నారు. దీంతో తమ ప్రాంతంలో బుల్లెట్ ట్రైన్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

520 కిలోమీటర్లు..

రాష్ట్రంలో హైదరాబాద్ నుంచి పుణె, హైదరాబాద్ నుంచి బెంగళూరుకు, హైదరాబాద్ నుంచి అమరావతి వరకు మూడు రూట్లలో కలిపి రాష్ట్రంలో మొత్తం 520 కి.మీ వరకు బుల్లెట్ ట్రైన్ రూట్లు వెళ్తాయని గుర్తించారు. రైల్వే లైన్‌తో పాటు బుల్లెట్ ట్రైన్ స్టేషన్లు, జంక్షన్లు, ఇతర వాటి కోసం మొత్తంగా దాదాపుగా 2,500 ఎకరాల వరకు భూమి మూడు రూట్లలో అవసరం ఉంటుందని అంచనా వేశారు. ఈ భూ సేకరణతో పాటుగా బుల్లెట్ ట్రైన్‌కు అయ్యే మొత్తం వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించనుంది. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రకటించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి భారం ఉండదు.

రూ.15-20 లక్షల కోట్లు

బుల్లెట్ ట్రైన్ రూట్లు, మౌలిక సదుపాయాలకు సంబంధించి నిర్మాణ పనులను చేపట్టడానికి కార్పొరేషన్ లేదా ఎస్పీవీ ఏర్పాటు చేస్తారా? అనే దానిపై ఇంకా ఎలాంటి స్పష్టత లేదు. బుల్లెట్ ట్రైన్స్ అన్ని రూట్లను పూర్తి చేయడానికి దాదాపుగా రూ.15 లక్షల కోట్లకు పైగా నిధులు అవసరమవుతాయని, దాదాపు పదేళ్ల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. అయితే, ఆఖరు వరకు అంచనా వ్యయం రూ.20 లక్షల కోట్లకు పెరగవచ్చని అధికారులు చెప్తున్నారు. ఏటా ప్రతి సంవత్సరం బుల్లెట్ ట్రైన్ల కోసమే రూ.2 లక్షల కోట్లు అవసరమవుతాయి. దీని కోసం కేంద్ర ప్రభుత్వం జపాన్, ఏడీబీ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటుందని, ఆ సంస్థలు కూడా రుణాలు ఇవ్వడానికి ఇప్పటికే ప్రాథమికంగా అంగీకరించాయని చెప్తున్నారు.

హబ్‌గా హైదరాబాద్

కేంద్రం గత ఫిబ్రవరిలో ప్రకటించిన బడ్జెట్‌లో మొత్తం 7 రూట్లలో బుల్లెట్ ట్రైన్లను మంజూరు చేసింది. ఇందులో ప్రధానమైన రూట్లకు హైదరాబాద్‌ను హబ్‌గా మార్చారు. దీంతో హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ హబ్‌గా మారనుంది. హబ్ కోసం అవసరమైన భూమిని ప్రభుత్వం గుర్తించింది. శంషాబాద్ సమీపంలోని బహదూర్ గూడలో భూమిని గుర్తించారు. అక్కడ బుల్లెట్ ట్రైన్, మెట్రో, బస్ టర్మినల్స్ ఏర్పాటు చేయనున్నారు. మూడు ఒకే దగ్గర ఉండటం ద్వారా రాబోయే రోజుల్లో బహదూర్ గూడ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా మారనుంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం బుల్లెట్ ట్రైన్ల కోసం సూచించిన రూట్ మ్యాప్ ఫైనల్ కాదని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రతిపాదనలు మాత్రమే అడిగారని, కేంద్రం స్వతంత్ర సంస్థతో సర్వే చేయించి, సాంకేతికంగా ఇతరత్రా, భవిష్యత్ అవసరాలు, అనుమతుల సమస్యలకు ఇబ్బందులు లేకుండా చూసుకునే విధంగా రూట్ మ్యాప్‌ను ఖరారు చేస్తారని తెలుస్తోంది.

# బోండాకు అధిష్టానం షోకాజ్



**న్యూస్ డెస్క్, 27 జూలై (ఇది కద నిజం):** టీడీపీ నేత బోండా ఉమా వ్యవహారం ఆ పార్టీలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. గుంటూరులో నిర్వహించిన 'ముద్రగడ సంస్మరణ సభ'లో మాజీ మంత్రి అంబటి రాంబాబుతో కలిసి కూర్చోవడం, సన్నిహితంగా మెలగడం వంటి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో బోండా ఉమా వ్యవహారం, పార్టీ ప్రతిష్టపై ఎఫెక్ట్ పడింది. దీంతో ఈ అంశం పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్లింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. బోండా వ్యవహారంపై విచారణకు త్రీమెన్ కమిటీని నియమించారు. ఇందులో సభ్యులుగా పల్లా శ్రీనివాస్‌తో పాటు కిలారు రాజేష్, నిమ్మల రామానాయుడితో త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేశారు. మంగళవారం పార్టీ కేంద్రకార్యాలయానికి రావాలని బోండా ఉమాకు పిలుపునిచ్చారు. అంబటితో కలిసి వేదిక పంచుకోవడంపై విచారణ ఇవ్వాలని సూచించారు.

# పాతవారికేనా..కొత్తవారికీనా?

మొదటి పేజీ తరువాయి

మాకూ ఓ చాన్స్ ఇవ్వండి ప్లీజ్..

అయితే మొదటిసారి పదవులు ఇచ్చాక ఆయా సంస్థల్లో ఏం జరుగుతుందో అర్థం చేసుకుని పట్టు సాధించేందుకే ఇంత సమయం పట్టిందని ఇంతలోనే పదవీ కాలం ముగిసిపోవడంతో ఇక తమ మార్క్ ఎలా చూయించుకోగలమంటూ తాజా మాజీ చైర్మన్లు ఆవేదన వెల్లి బుచ్చుకుంటున్నారట. అందువల్ల మరోసారి తమకే అవకాశం కల్పిస్తే తమ సత్తా ఏంటో నిరూపించుకునేందుకు అవకాశం దక్కినట్లు అవుతుందని పార్టీ పెద్దల వద్ద తమ గోడును వినిపిస్తున్నారట. అయితే మళ్లీ పాతవారికే అవకాశం కల్పిస్తే తమ పరిస్థితి ఏంటి అనే ఒత్తిడి ఆశావహుల నుంచి పార్టీ పెద్దలపై పెరుగుతోందనే చర్చ వినిపిస్తోంది. కష్టనష్టాల్లో పార్టీకి వెన్నంటి ఉన్నామని, పార్టీనే నమ్ముకుని ఉన్న తమకు ఒక్క చాన్స్ ఇవ్వాలని లేదంటే పార్టీ కోసం పని చేసి ప్రయోజనం ఏంటనే ఆవేదన పదవులు ఆశిస్తున్న వారి నుంచి వ్యక్తం అవుతోందట. దీంతో తాజా మాజీలు, కొత్త ఆశావహుల మధ్య మింగమంటే కప్పకు కోపం వద్దంటే పాముకు కోపం అన్న చందంగా పార్టీ పెద్దల పరిస్థితి తయారైందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

సీఎం నయా ఫార్ములా:

ఈ పరిస్థితికి చెక్ పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నయా ఫార్ములా తెరపైకి తీసుకువచ్చినట్లు గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ విడతలో పలువురికి తిరిగి రెన్యువల్ కాకపోయినా, సీనియర్ నాయకులకు పదవులు దక్కకపోయినా పార్టీలో అసమ్మతి, తిరుగుబాటు రాకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకత్వం ఒక కొత్త వ్యూహాన్ని సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) జరగడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో నామినేటెడ్ పదవులు దక్కని సీనియర్ నాయకులకు వచ్చే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించేలా హామీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. నామినేటెడ్ పదవులు దక్కని సీనియర్లకు భవిష్యత్తులో అసెంబ్లీ లేదా లోక్‌సభ టికెట్ ఇస్తామని ముందస్తు హామీ ఇవ్వడం ద్వారా పార్టీలో అంతర్గత విభేదాలు, అసంతృప్తులు తలెత్తకుండా అడ్డుకోవచ్చని పార్టీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

అంగీకరించేదెంతమంది?:

డిలిమిటేషన్ ప్రక్రియ ద్వారా రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 119 నుండి 182కి పెరిగే అవకాశం ఉంది. అలాగే లోక్‌సభ స్థానాల సంఖ్య కూడా 17 నుండి 26కి పెరగనున్నట్లు చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కళ్ళముందున్న నామినేటెడ్ పదవిని కాదని భవిష్యత్తులో ఇస్తామనే టికెట్ హామీకి ఎంత మంది అంగీకరిస్తారనేది ఉత్కంఠగా మారింది. ఎన్నికల నాటికి రాజకీయ పరిణామాలు, పరిస్థితులు ఎలా ఉంటాయో అని ఆందోళన చెందుతున్న నేతలు ఫ్యూచర్ సంగతి అప్పుడు చూద్దాం ఇప్పుడైతే ఈ చాన్స్ వదిలిపెట్టకూడదనే పట్టుదలతో ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేసేందుకు పీసీసీ కసరత్తు చేస్తుండగా ఇందులో ఎవరికి పదవులు మోక్షం దక్కనుందో చూడాలి.

# జై యువ సరే... మన విద్యార్థులకు ఈ గతేంటి సీఎం రేవంత్?

- సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దారుణ పరిస్థితులు బట్టబయలు
- 900 మంది విద్యార్థులకు సరిపోని తరగతి గదులు
- లెక్చరర్ల కొరత బాలురకు టాయ్లెట్లు లేవు

మూడేళ్లుగా వినియోగంలోకి రాని కొత్త భవనం

- ప్రభుత్వ నిర్లక్ష్యంపై జై స్వరాజ్ పార్టీ ఆగ్రహం



ఇది కద నిజం,హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా సంస్థల వాస్తవ పరిస్థితులను ప్రజల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో చేపట్టిన పరిశీలన కార్యక్రమంలో భాగంగా ఈరోజు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను పార్టీ బృందంతో కలిసి ఆయన సందర్శించారు. కళాశాల పరిస్థితులను పరిశీలించిన అనంతరం మాట్లాడిన కేఎస్ఆర్ గౌడ, ప్రభుత్వ విద్యార్థులు చదువుకునే పరిస్థితులు చూస్తే హృదయం కలిచివేస్తోందన్నారు. ఒకవైపు ప్రభుత్వం విద్యాభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటుంటే, మరోవైపు ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులు కనీస సౌకర్యాలు కూడా లేక అవస్థలు పడుతున్నారని విమర్శించారు.

సుమారు 900 మంది విద్యార్థులు చదువుతున్న ఈ కళాశాలలో సరిపడా తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనేక లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో బోధన సక్రమంగా సాగడం లేదని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం నిర్మించిన కొత్త భవనం పూర్తై మూడేళ్లు గడిచినా, కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడంతో ఇప్పటికీ కళాశాల వినియోగానికి అప్పగించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన భవనం ఖాళీగా ఉండగా, విద్యార్థులు మాత్రం ఇరుకైన గదుల్లో చదువుకోవాల్సి రావడం దురదృష్టకరమన్నారు. కళాశాలలో బాలురకు ఒక్క మరుగుదొడ్డి కూడా లేకపోవడం, బాలికలకు ఉన్న మరుగుదొడ్లు కూడా అవసరాలకు సరిపోకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని తెలిపారు. ఇది విద్యార్థుల ఆరోగ్యం, గౌరవం, విద్యా హక్కుపై ప్రత్యక్ష ప్రభావం చూపుతోందన్నారు.

కళాశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో ఆకతాయిల సంచారం పెరిగిందని, తరగతులు జరుగుతున్న సమయంలోనే బయట వ్యక్తులు కళాశాల పరిసరాల్లో సిగరెట్లు తాగడం వల్ల అధ్యాపకులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని చెప్పారు. రాత్రి వేళల్లో మద్యం సేవించి సీసాలు పగులగొట్టి వెళ్లడం వల్ల విద్యా వాతావరణం పూర్తిగా దెబ్బతింటోందన్నారు.

ఇంకా విచారకరమైన విషయం ఏమిటంటే, కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించేందుకు స్థానిక దాతలు ముందుకు వచ్చినప్పటికీ అధికారులు అనుమతులు ఇవ్వకపోవడం. “అమ్మా పెట్టదు అడుక్కు తిననీయదు” అన్నట్లు ప్రభుత్వ వ్యవహారం ఉందని ఆయన విమర్శించారు. విద్యాశాఖ బాధ్యతలను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్యా సంస్థల పరిస్థితిపై వెంటనే స్పందించాలని, సరూర్‌నగర్ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కేఎస్ఆర్ గౌడ డిమాండ్ చేశారు. జై స్వరాజ్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ఖాళీ అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తామని, పెండింగ్‌లో ఉన్న భవనాలను వెంటనే వినియోగంలోకి తీసుకొస్తామని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన ప్రభుత్వ విద్య అందేలా సమగ్ర విద్యా సంస్కరణలు అమలు చేస్తామని కాసాని శ్రీనివాసరావు గౌడ హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమాన్ని జై స్వరాజ్ పార్టీ నిరంతరం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ జనగాం వెంకటేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా నీట్ బాధితుల నివాళి సభ

## కేంద్ర మంత్రి రాజీనామా విద్యార్థి లోకం సాధించిన విజయం: సీపీఐ




ఇది కద నిజం, రాజేంద్రనగర్ : రాజేంద్రనగర్ మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ , ఏఐవైఎఫ్ , ఏఐఎస్ఎఫ్ , ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల సమితి ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజీ వల్ల ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు ఘనంగా నివాళులర్పించారు. మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుస్తకాల నర్సింగ్ రావు మరియు మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా 21 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు పెద్దఎత్తున ఉద్యమం చేస్తుంటే, వారిపై లాఠీచార్జీకి తెగబడిన ప్రభుత్వాలు భవిష్యత్తులో తీవ్రమైన గుణపాఠాలు మూటగట్టుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థుల పోరాటం మరియు ప్రజాస్వామ్య విజయంతోనే కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని కొనియాడారు. నీట్ లీకేజీ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పాశవికంగా ప్రవర్తించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసే బాధ్యత పాలకులపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జే. ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జే. విజయనంద్ గౌడ్, ప్రముఖులు పసుపుల జయరాం, పసుపుల సుదర్శన్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల అధ్యక్ష కార్యదర్శులు కన్నగారి లక్ష్మి, మునీశ్వరి, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండీ సలీం, సయ్యద్ కాజా, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, సీపీఐ శాఖ కార్యదర్శులు సి. హెచ్. నర్సిరెడ్డి, కృష్ణ, లింగారెడ్డి, రాంరెడ్డి, జే. సదానంద గౌడ్, పాండు, సాబీర్ హుస్సేన్ భాయ్, శ్రీరాములు, వాణి పాల్గొన్నారు. అలాగే ఏఐవైఎఫ్ నాయకులు రాణి, నవీన్, ప్రభాకర్ మరియు మహిళా సమైక్య నాయకులు మౌనిక, జ్యోతి, సునీత, ఊర్మిళ, బుజ్జి, జిలాని, కైలాసమ్మ, గంగారం, నాగార్జునాచారి తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.

# సమాజసేవకు కొడుకును అంకితం చేసిన మల్లూరు కు సీపీఎం నివాళి”

- అంగవైకల్యాన్ని సైతం లెక్కచేయకుండా వేలాది కిలోమీటర్ల దూరం నడిచిన బాటసారి: బొంతు రాంబాబు(సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు)
- నిస్వార్థంగా,నిరాడంబరంగా జీవించిన మహోన్నత వ్యక్తి: చలమాల విఠల్ రావు(సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు)
- ఆస్తులు లేకున్నా ఆయన ఆలోచన గొప్పది : మెరుగు సత్యనారాయణ( ఏ.ఐ. ఏ.డబ్ల్యూ.యు రాష్ట్ర నేత)

సత్తుపల్లి, జూలై 27 (ఇది కద నిజం): నిరంతరం సమాజ సేవకు పాటుపడే భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) కు తమ పెద్ద కొడుకును అంకితం చేసిన అమరజీవి మల్లూరు వెంకట సత్యనారాయణ కు సీపీఎం రాష్ట్ర,జిల్లా నేతలు సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు.పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డులో గల కర్మల భవనంలో జరిగిన మల్లూరు మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ అవినీతి చేయకుండా,ఎవరికి హాని చేయకుండా తమ కుటుంబాన్ని పోషించాలని సదుద్దేశ్యంతో జీవించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.తనకున్న అంగ వైకల్యాన్ని సైతం లెక్కచేయకుండా వేలాది కిలోమీటర్ల దూరం కాలి నడకతో నడిచి కార్మికుల,కూలీల నివాస ప్రాంతాల్లో చిరు వ్యాపారం చేస్తూ జీవనం గడిపిన బాటసారి సత్యనారాయణ అని ఆయన జీవితం నేటి యువతకు మార్గదర్శం అని అన్నారు.అనంతరం పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు, ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నేత(ఏఐఏడబ్ల్యు యు) నేత మెరుగు సత్యనారాయణ,సీపీఎం పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు లు మాట్లాడుతూ ఆస్తులు కూడబెట్టడానికి కాకుండా పొట్ట కూటి కోసం నిస్వార్థంగా నిరాడంబరంగా జీవించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.ఆస్తులు లేకున్నా ఆయన ఆలోచన గొప్పది అని అన్నారు.సత్తుపల్లి ప్రాంతంలో కేలండర్ల బాబాయి లేరని తెలిచిన ప్రజలు కన్నీరు పెట్టిన పరిస్థితి ఉందని ప్రజల మనసులో వెంకట సత్యనారాయణ చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.మల్లూరు చిత్ర పటానికి పుష్పాలు వేసి పిడికిలి బిగించి అభివాదం చేశారు.ఈ కార్యక్రమంలో: మల్లూరు సతీమణి పద్మావతి, కొడుకులు మల్లూరు చంద్రశేఖర్,

మల్లూరు మోహన్,పట్టణ గుమస్తాల సంఘం అధ్యక్షులు అల్లంశెట్టి రాశీబాబు,రత్నాకర్, మోహన్,జర్నలిస్టులు ఆరెంపుల హరిబాబు,తోట నాని,తెలుగుదేశం నాయకులు పోట్రూ రామారావు,తిమ్మిడి రాంబాబు,చల్లగుల్ల



అప్పారావు,పలగాని రమ్య,ఉండవల్లి శ్రీకాంత్, వేంసూరు మండల సీపీఎం నాయకులు డంకర శ్రీను,బూరుగు శ్రీదేవి,సోనాక్షి,తుంగా నాగరాజు,కోటి,టోపీ శ్రీను బంధుమిత్రులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి లంచం కేసులో ఏసీబీకి చిక్కిన జీపీఓ



ఇది కద నిజం,పరిగి: దోమ మండలం మోత్కూర్ గ్రామానికి చెందిన జీపీఓ జగదీశ్, కళ్యాణ లక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుడి నుంచి ఫైల్ ముందుకు కదిలించేందుకు రూ.6 వేల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. లంచం ఇవ్వడానికి నిరాకరించిన బాధితులు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, జగదీశ్ లంచం తీసుకుంటున్న సమయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో చోటు చేసుకుంటున్న అవినీతి మరోసారి వెలుగులోకి వచ్చింది. పేదల కోసం ఉద్దేశించిన పథకాలను కొందరు అధికారులు ఆదాయ మార్గంగా మార్చుకోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రజల సంక్షేమానికి అడ్డంకిగా మారుతున్న ఇలాంటి అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.


# పాలెం ప్రాజెక్టు ప్రధాన పంట కాలువలో పడి రైతు మృతి..



ములుగు జిల్లా, వెంకటాపురం మండలం ఉప్పెడు – వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని టేకులబోరు గ్రామానికి చెందిన పొడెం రాజబాబు (54) పాలెం ప్రాజెక్టు ప్రధాన పంట కాలువలో పడి రైతు మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పాలెం ప్రాజెక్టు ప్రధాన పంట కాలువలో పడి ఒక రైతు మృతి చెందడంతో గ్రామంలో శోకసంద్రం నెలకొంది. మృతుడు ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న రైతు కావడంతో ఈ ఘటన స్థానిక ప్రజలను తీవ్రంగా కలచివేసింది. సమాచారం అందుకున్న వెంటనే గ్రామస్థులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు ఘటనాస్థలికి చేరుకుని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది. మృతుడి కుటుంబ సభ్యుల రోదనలు హృదయ విదారకంగా మారాయి. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న రైతు ఆకస్మిక మరణంతో వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, రైతు బీమా లేదా ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా రావాల్సిన అన్ని ప్రయోజనాలను వేగంగా అందించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువ వెంట తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు జరగకుండా రక్షణ కంచెలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా నీటిపారుదల శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషాద ఘటనపై జిల్లా అధికారులు స్పందించి మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. రైతు కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# వరంగల్ విద్యా అభివృద్ధిపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్, భౌతిక మౌలిక వసతుల అభివృద్ధి అంశాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రస్తావించారు. సమగ్ర శిక్ష పథకం అమలు, డిజిటల్ విద్య విస్తరణ, పాఠశాలల మౌలిక వసతుల కల్పన, కేంద్ర నిధుల కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రభుత్వ విద్య బలోపేతం, పాఠశాలల్లో సౌకర్యాల పెంపు కోసం తాను నిరంతరం పార్లమెంట్‌లో గొంతు వినిపిస్తున్నానని ఎంపీ కడియం కావ్య పేర్కొన్నారు.తెలంగాణతో పాటు వరంగల్ జిల్లాకు గత ఐదేళ్లలో కేంద్రం నుంచి అందిన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులు, విద్యార్థులకు కలిగిన ప్రయోజనాలపై సమగ్ర వివరాలు ఇవ్వాలని కోరారు.ఈ ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.సమగ్ర శిక్ష పథకం కింద దేశవ్యాప్తంగా పీఎం ఈ-విద్య, దీక్ష, ఐసీటీ ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ద్వారా సాంకేతిక ఆధారిత బోధనను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాల వార్షిక కార్యాచరణ ప్రణాళికల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రానికి గత ఐదేళ్లుగా డిజిటల్ విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి గణనీయమైన మద్దతు అందించామని కేంద్రం పేర్కొంది.2025--26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలో 1,242 ఐసీటీ ల్యాబ్‌లు, 2,036 స్మార్ట్ క్లాస్‌రూమ్‌లకు ఆమోదం తెలుపుతూ రూ.108.98 కోట్లు మంజూరు చేసినట్లు వివరించింది.



ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్‌లో ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని తెలిపారు.విద్య, మౌలిక వసతులు, డిజిటల్ సదుపాయాల అభివృద్ధికి అవసరమైన మరిన్ని నిధులు, ప్రాజెక్టులు సాధించేందుకు పార్లమెంట్ వేదికగా నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలంటే డిజిటల్ వసతులు, ఐసీటీ ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు అత్యంత అవసరమని పేర్కొంటూ, ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు.దవరంగల్‌ను విద్యా రంగంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# ఎంజీఎం ఆసుపత్రిలో మహిళ మెడలోని బంగారు పుస్తెలు చోరీ

వరంగల్, ఇది కద నిజం జూలై 27

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స కోసం ఉన్న ఓ మహిళ మెడలోని బంగారు పుస్తెలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు, కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త మద్యం మత్తులో వచ్చి దాడి చేయడంతో గాయపడిన మహిళ ఈ నెల 25వ తేదీన సాయంత్రం సుమారు 5 గంటలకు చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లింది. అప్పటికే ఓపీ విభాగం మూసివేయబడటంతో ఆసుపత్రిలోనే ఉండిపోయింది. మరుసటి రోజు (జూలై 26) రాత్రి సుమారు 7 గంటలకు భోజనం చేసిన అనంతరం ఎమర్జెన్సీ వార్డు సమీపంలోని గద్దెపై విశ్రాంతి తీసుకుంది.అనంతరం రాత్రి సుమారు 8.30 గంటలకు మేల్కొని చూసుకోగా, మెడలో ఉన్న పసుపు తాడును కోసి దానికి ఉన్న రెండు బంగారు పుస్తెలు కనిపించకుండా పోయినట్లు గుర్తించింది.దొంగిలించబడిన బంగారు పుస్తెల బరువు సుమారు 5 గ్రాములు కాగా, వాటి విలువ సుమారు రూ.40 వేల వరకు ఉంటుందని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఆసుపత్రి పరిసరాల్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ నిందితుల



కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం.

# సినిమా న్యూస్

## 'మహేంద్ర గిరి వారాహి' రిలీజ్ డేట్ ఫిక్స్

గత ఏడాది 'అనగనగా' మూవీతో హిట్ అందుకున్న సుమంత్ అదే జోష్‌ను కంటిన్యూ చేస్తూ వరుస సినిమాలతో ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతున్నారు. ఆధ్యాత్మిక అంశాలను అద్భుతంగా తెరకెక్కించే దర్శకుడు సంతోష్ జాగర్లపూడితో కలిసి ఆయన చేస్తున్న లేటెస్ట్ డివైన్ మిస్టిక్ థ్రిల్లర్ 'మహేంద్ర గిరి వారాహి'. భక్తి, సైన్స్, మైథాలజీ, మిస్టరీల కలబోతగా రూపొందుతున్న ఈ ఆధ్యాత్మిక సస్పెన్స్ థ్రిల్లర్‌ను రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్స్‌పై కలిపు మధు, లక్ష్మణ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌లో మీనాక్షి గోస్వామి, ఐశ్వర్య రాజేష్, మాళవిక నాయర్ హీరోయిన్లుగా నటిస్తుండగా, బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, రాజీవ్ కనకాల, అలీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. ఈ నేపథ్యంలో చిత్రబృందం విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ మిస్టిక్ థ్రిల్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు వెల్లడించింది. సుమంత్ కెరీర్‌లోనే ఎంతో భిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుండటంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి సంచలనం సృష్టిస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.




## 'జై హనుమాన్'లో రానా?

ప్రస్తుతం ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో సీక్వెల్స్ హవా నడుస్తోంది. ఒక సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొడితే చాలు.. దానికి రెండు, మూడు భాగాలు తీస్తూ ప్రేక్షకులు మెచ్చే కంటెంట్‌ను అందిస్తున్నారు మన మేకర్స్. ఈ ట్రెండ్‌లోనే 2024 సంక్రాంతికి వచ్చి బాక్సాఫీస్ వద్ద పెను సంచలనం సృష్టించిన చిత్రం 'హనుమాన్'. తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 400 కోట్లకు పైగా వసూళు సాధించి సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. ఈనేపథ్యంలోనే మేకర్స్ దీని రెండో భాగాన్ని అధికారికంగా ప్రకటించారు. అంతేకాకుండా 'జై హనుమాన్'కు సంబంధించిన షూటింగ్‌ను కూడా ప్రారంభించారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వస్తున్న ఈ భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌లో 'హనుమంతుడి' పాత్రలో కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి నటిస్తుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన వార్తలు నిమిషాల్లో వైరల్ అవుతుంటాయి. ఇదిలా ఉంటే, ఈ సినిమాకి సంబంధించి ఒక మైండ్ బ్లోయింగ్ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో టాలీవుడ్ భల్లాలదేవ రానా దగ్గుబాటి ఒక అత్యంత కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారట. పౌరాణికంలో ఎంతో ప్రాధాన్యం ఉన్న 'అశ్వత్థామ' పాత్రలో రానా నటించనున్నట్లు టాక్ . ఒకవేళ ఇదే నిజమైతే రిషబ్ శెట్టి, రానాలాంటి పవర్ హౌస్ యాక్టర్స్ ఒకే స్క్రీన్ పై కనిపిస్తే థియేటర్లలో పూనకాలు రావడం ఖాయమని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.



## సెకండ్ సింగిల్ డేట్ లాక్

మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం 'ఇరుముడి' చిత్రంలో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 21న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి తొలి పాటను విడుదల చేసిన మేకర్స్, ఇప్పుడు రెండో పాట విడుదలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, ఈ సినిమా రెండో సింగిల్‌ను జూలై 29న విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా త్వరలోనే వెలువడే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ప్రియ భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బేబీ నక్షత్ర కీలక పాత్రలో కనిపించనుంది. సాయికుమార్ ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు.




## పొలిమేర-3లో యాక్షన్ కింగ్

ఓటీటీలో చిన్న సినిమాగా విడుదలై ప్రేక్షకులను కట్టిపడే కంటెంట్‌తో పెను సంచలనం సృష్టించింది 'పొలిమేర'. సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల నటించిన ఈ చిత్రం ఎంతోమందిని ఆకట్టుకుంది. దీంతో ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'పొలిమేర-2'తెరకెక్కించగా.. అది కూడా బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌ను రాబట్టుకుంది. ఇప్పుడు ఈ సూపర్ హిట్ ఫ్రాంచైజీ నుంచి రాబోతున్న 'పొలిమేర-3'పై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి మూవీ టీమ్ ఒక బిగ్ సర్ ప్రైజ్ ఇచ్చింది. గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తలను నిజం చేస్తూ, ఈ మూడో భాగంలో యాక్షన్ స్టార్ అర్జున్ సర్జా ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

ఆయనకు స్వాగతం పలుకుతూ 'యాక్షన్ మీట్స్ పవర్.. సెన్సేషన్ సృష్టించే కంటెంట్‌తో రాబోతోంది' అనే క్యాప్షన్‌తో ఒక స్పెషల్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో అర్జున్ ఎంట్రీ ఇస్తూ విలన్లను చితకబాదడం, నోట్లో సిగరెట్‌తో వైల్డ్ లుక్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని ఒక్కసారిగా పెంచేసింది. చేతబడి, క్షుద్ర పూజలు, పల్లెటూరి నేపథ్యంలోని థ్రిల్లింగ్ అంశాలతో ఈ కథ సాగనుందని తెలుస్తోంది. గత రెండు భాగాలను అద్భుతంగా తెరకెక్కించిన అనిల్ విశ్వనాథ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సోనిలి నారంగ్ ప్రజెంట్స్, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ మరియు వంశీ నందిపాటి ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. 'పొలిమేర-2' ముగింపులో మిగిలిన సస్పెన్స్ ప్రశ్నలకు ఈ మూడో భాగంలో సమాధానాలు దొరుకుతాయని ఆశిస్తున్న అభిమానులకు, అర్జున్ రాకతో సినిమా రేంజ్ మరింత పెరిగినట్లయింది.




## చిట్టిబాబుగా వెంకటేష్




విక్టరీ వెంకటేష్ తన 77వ ప్రాజెక్టు అయిన 'ఆదర్శ కుటుంబం'తో ఫ్యామిలీ ఆడియన్స్‌ను మరోసారి కనువిందు చేసేందుకు సిద్ధమవుతున్నాడు. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా అక్టోబర్ 2న రిలీజ్ అయ్యేందుకు సిద్ధంగా ఉండగా.. తాజాగా ఇందులో వెంకీ పాత్రను చిట్టిబాబుగా పరిచయం చేస్తూ స్పెషల్ వీడియోను షేర్ చేశారు. 'కిచెన్‌లో ఏసీ ఉంది నువ్వు హ్యాపీగా పని చేసుకోవచ్చు.. వాషింగ్ మిషన్ కూడా ఉంది నీకు పని తగ్గిపోయింది' అంటూ శ్రీనిధి డైలాగ్స్‌తో స్టార్ట్ అయిన ఈ వీడియోలో 'యస్ నేనే ఇంటి యజమాని' అంటూ వెంకీ భార్య (శ్రీనిధి శెట్టి) చాటు భర్తగా కనిపించారు. ఇదంతా చూసిన నారా రోహిత్ 'ఆదర్శ కుటుంబం' అనడంతో వీడియో ఎండ్ అవుతుంది. మొత్తంగా ఈ స్పెషల్ వీడియోతో సినిమాలో ఏ రేంజ్ ఫన్ ఉండబోతున్నదో చూపించేసి ఫ్యామిలీ ఆడియన్స్‌లో అంచనాలు పెంచేశాడు దర్శకుడు త్రివిక్రమ్. కాగా.. ఈ సినిమాలో పోలీస్ అధికారిగా నారా రోహిత్ ప్రత్యేక పాత్రలో కనిపించనుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నాడు.